
పరకాల: మొక్కలు నాటుతున్న పరకాల మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ


ఆత్మకూరు: మొక్కలు నాటుతున్న వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి


పులుకుర్తిలో మొక్కలను నాటుతున్న సర్పంచ్ గోవిందు అశోక్, అధికారులు


పర్వతగిరి: వడ్లకొండలో హరితహారంలో మొక్కలను నాటుతున్న సర్పంచ్ అమడగాని రాజు యాదవ్

# 'హరిత' పండుగ

- ఘనంగా తెలంగాణ హరితోత్సవం
- సీఎం కేసీఆర్ ముందుచూపుతోనే 'హరితహారం'
- మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు

## హరితహారంతో రాష్ట్రమంతా పచ్చదనం

### వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్

కరీమాబాద్: సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారంతో రాష్ట్రమంతా పచ్చదనంగా మారిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మామునూరులోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో నిర్వహించిన హరితోత్సవంలో ఆయన మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడుకోవాలన్నారు. కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ మహానగరపాలక సంస్థ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, పీటీసీ ప్రిన్సిపల్ పూజ, సీనియర్ సిటిజన్ ఇనుగాల జోగిరెడ్డి, పీటీసీ సిబ్బంది పాల్గొన్నారు.


మొక్కలు నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్, చిత్రంలో కలెక్టర్ ప్రావీణ్య, కమిషనర్ షేక్ రిజ్వాన్‌భాషా, పీటీసీ ప్రిన్సిపాల్ పూజ

పరకాల, జూన్ 19: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ హరితోత్సవం జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. పరకాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత (సక్సెస్) పాఠశాల ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితా రామకృష్ణ హాజరై పలు పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షిస్తేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. అడవుల శాతం తగ్గుతున్నందున సీఎం కేసీఆర్ హరితహారం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనం పెరిగిందన్నారు. మొక్కలు పెంచేందుకు ప్రతి గ్రామంలో, పట్టణాల్లో నర్సరీలను కూడా ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఎంతో ముందుచూపుతో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, ఎఫ్‌ఆర్‌వో భిక్షపతి, మున్సిపల్ కమిషనర్ తిరునహరి శేషాంజన్‌స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, కౌన్సిలర్లు చందుపట్ల సుజాత, శనిగరం రజిని, ఒంటేరు సారయ్య, నల్లెల్ల జ్యోతి, మార్క ఉమాదేవి, ఎన్‌జీవో రవికుమార్, డీఆర్‌వో మైసయ్య పాల్గొన్నారు.

### గ్రామాలన్నీ పచ్చదనం

ఆత్మకూరు: మండలంలో తెలంగాణ హరితోత్సవంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలను నాటారు. ఎంపీపీ మార్క సుమలత, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆకు పచ్చని తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ తలపెట్టిన హరితహారం కార్యక్రమంతో గ్రామాలన్నీ పచ్చదనంగా మారాయన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో చేతన్‌కుమార్‌రెడ్డి, ఏపీవో రాజిరెడ్డి, సర్పంచ్‌లు మచ్చిక యాదగిరి, రంపీసా మనోహర్, ఎనకతళ్ల విజయహంసాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ వంగాల స్వాతీ భగవాన్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ వీర్ల వెంకటరమణ, రేవూరి జయపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు పాపని రవీందర్, బైగాని రాజేందర్, పంచాయతీ కార్యదర్శులు మేడ యాదగిరి, జీ రాజేందర్, అనూష, రవికుమార్ పాల్గొన్నారు.

### గాంధీనగర్ శివారులో..

సంగెం: మండలంలో అన్ని గ్రామాల్లో హరితోత్సవంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటి నీరు పోశారు. మండలంలోని గాంధీనగర్ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ భూముల్లో రెండున్నర ఎకరాల్లో ఎంపీపీ కందకట్ల కళావతి, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డితోపాటు అధికారులు మొక్కలు నాటి నీరు పోసి, హరితహారం ప్రతిజ్ఞ చేశారు. వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి కల్పన, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, ఎంపీవో కొమురయ్య, సర్పంచ్ రావిపాటి ఏకాంబ్రం, పంచాయతీ కార్యదర్శి బి.తిరుమల, ఏపీవో లక్ష్మి పాల్గొన్నారు.

### పట్టణ ప్రకృతి వనాల్లో మొక్కలకు నీళ్లు

వర్ధన్నపేట: గ్రామాల్లో హరితోత్సవం ఘనంగా జరిగింది. మండలంలోని చెన్నారంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు మొక్కలు నాటారు. వర్ధన్నపేట పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, కమిషనర్ గొడిశాల రవీందర్ ఆధ్వర్యంలో మియావాకీలు, పట్టణ ప్రకృతి వనాల్లోని మొక్కలను నీళ్లు పోశారు. పలుచోట్ల కౌన్సిలర్‌లు, కార్యాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### హరితహారంతో కాలుష్యం నుంచి రక్షణ

నడికూడ: మండల కేంద్రంలో సర్పంచ్ ఊర రవీందర్ రావు ఆధ్వర్యంలో హరితోత్సవం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం హరితహారం ద్వారా గ్రామాల్లో మొక్కలు నాటుతూ వాతావరణాన్ని కాలుష్యం నుంచి కాపాడుతున్నదని సర్పంచ్ తెలిపారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, వాటర్ ట్యాంకర్ అందించిందని తెలిపారు. ఎంపీపీ మచ్చ అనసూర్య, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ అప్పం చేరాలు, ఎపిఎం రమాదేవి, పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్, ఫీల్డ్ అసిస్టెంట్ నీరటి రాములు, అంగన్‌వాడీ టీచర్ అనిత పాల్గొన్నారు.

### ఊరూరా..

దామెర: మండలంలోని పులుకుర్తిలో సర్పంచ్ గోవిందు అశోక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు హరితోత్సవంలో మొక్కలను నాటారు. సీఎం కేసీఆర్‌తో తమ గ్రామానికి పల్లె ప్రకృతివనం, నర్సరీలు వచ్చాయని, మొక్కలు నాటామని సర్పంచ్ గోవిందు అశోక్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏఈవో పవన్, హెచ్‌ఎం పద్మ పాల్గొన్నారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్ మొక్కలు నాటారు. ఎంపీడీవో కాసర్ల రవీందర్, ఎంపీవో నాగరాజు, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోలం కృపాకర్‌రెడ్డి, సర్పంచ్ శ్రీరాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఏపీవో శారద, ఏపీఎం జాన్సీ, రిటైర్డ్ టీచర్ బాబురావు పాల్గొన్నారు. కోగిల్వాయిలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గట్ల విష్ణువర్ధన్‌రెడ్డి మొక్కలను నాటారు. ఎంపీటీసీ సంగనబోయిన మౌనికా కిరణ్, ఉపసర్పంచ్ గొల్కొండ సాంబయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ గుండా చంద్రమోహన్, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అక్తర్ పాల్గొన్నారు. ఊరుగొండలో వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ మొక్కలను నాటగా సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఉపసర్పంచ్ జన్ను విద్యాసాగర్, జన్ను సాంబయ్య, సిలివేరు నర్సయ్య, ముప్పు రామస్వామి పాల్గొన్నారు. ల్యాదెళ్లలో సర్పంచ్ కుక్క శ్రావణ్య అనిల్ పల్లెపకృతి వనంలో మొక్కలను నాటారు. తక్కళ్లపహాడ్ ఓగులాపురం, దమ్మన్నపేట, ముస్త్యాలపల్లి, సీతారాంపురం, దుర్గంపేటలో హరితోత్సవ వేడుకల్లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### బైరాన్‌పల్లి, అర్వపల్లిలో..

హసన్‌పర్తి: మండలంలోని బైరాన్‌పల్లి, అర్వపల్లిలో హరితోత్సవం ఘనంగా నిర్వహించారు. వైకుంఠధామంలో మొక్కలు నాటారు. సర్పంచ్‌లు కుందూరు సాంబరెడ్డి, తగరం జెన్నయ్య, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, కార్యదర్శి శ్రీనివాస్, రాజ్‌కుమార్, చిరంజీవి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని రైతువేదికల వద్ద ఏవో అనురాధ, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఏఈవోలు భాస్కర్, కల్పన, క్రాంతి, సంధ్య, అనుష పాల్గొన్నారు.

### పర్వతగిరిలో..

పర్వతగిరి: మండల కేంద్రంలో హరితోత్సవంలో మొక్కలు నాటారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో హరితహారం విజయవంతం చేశారని పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్‌రావు తెలిపారు. ఎంపీటీసీ మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, జీపీ కార్యదర్శి రఘు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. మండలంలోని వడ్లకొండలో సోమవారం సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ నేతృత్వంలో మొక్కలను నాటారు. ఉపసర్పంచ్ ఉప్పలయ్య, జీపీ కార్యదర్శి సునీల్, ఏఈఓ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మొక్క నాటిన మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీల తెలంగాణ హరితోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని రాగన్నగూడెంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సర్పంచ్ రెంటాల గోవర్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చింతల లక్ష్మీతో కలిసి మొక్కలు నాటారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో వర్ధన్నపేట సీఐ గడ్డం సదన్‌కుమార్, సిబ్బందితో కలిసి మొక్కలు నాటి నీళ్లు పోశారు. మండల కేంద్రంలో సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీలు అయిత రాంచందర్, బిల్ల రాధిక సుభాష్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు.


రాగన్నగూడెంలో మొక్క నాటి నీరు పోస్తున్న మంత్రి ఎర్రబెల్లి


సంగెం: మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేస్తున్న కందకట్ల కళావతి, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి


వర్ధన్నపేట: చెన్నారంలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ అప్పారావు


నడికూడ: హరితహారంలో మొక్కలను నాటుతున్న సర్పంచ్ రవీందర్‌రావు, ఎంపీపీ మచ్చ అనసూర్య

## మొక్కల రక్షణ అందరి బాధ్యత

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే

గీసుగొండ: మొక్కల రక్షణ అందరి బాధ్యత అని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే అన్నారు. మండలంలోని కోనాయిమాకుల, గంగదేవిపల్లి, మరియపురం, ఊకల్ గ్రామాల్లో హరిత దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. మరియపురంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యమంలా మొక్కలను నాటి పెంచుతున్నట్లు తెలిపారు. జడ్పీటీసీ పోలీసు ధర్మారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హరితహారంతో గ్రామాల్లో లక్షల్లో మొక్కలను నాటించారని తెలిపారు. ఎంపీడీవో వీరేశం, సర్పంచులు రాధాబాయి, గోనె మల్లారెడ్డి, అల్లం బాలిరెడ్డి, నాగదేవత, ఊకల్ ఎంపీటీసీ వీరరావు, ఎంపీవో ప్రభాకర్ పాల్గొన్నారు.


మరియపురంలో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే